కవితా కౌముది

జీవన లాలస

మల్లారెడ్డి మురళీ మోహన్





విస్తరించాలి...
విస్తరించడమంటే వెలుగుపంచడమే
వెలుగుపంచుతూ కరిగిపోవడమే
కరిగిపోవడమంటే
కనుమరుగవడంకాదు
జన్మాంతర కాంతిపరిమళాన్ని చల్లి
మాయమవడమే...
మాయమైపోయేముందు
మరికొన్ని కాగడాల్ని వెలిగించడమే...

తేలికపడాలి...
తేలిక పడడమంటే
బరువుల్ని దించుకోవడమే
భారరహితమై,
బంధనాలు తెంచుకోడమే.
బంధముక్తమవ్వడమంటే
పలాయనంకాదు,
పదిమంది నోళ్లలో
పేరుని పదిలపరిచి వేదిక దిగడమే.
దిగేముందు మరికొందరికి
మార్గదర్శనం చేయడమే

★★★

ముగింపు లేని ఆట

శ్రీ సాహితి

కిక్కిరిసిన
మనసును ఓ నిశబ్దం
ఆవహించి.....

చిత్రరూపంలో కాలమే
మనుగడకు ముడేసి
ఓ విచిత్ర పరీక్షలో
రక రకాల శిక్షలే ఫలితాలుగా

బహుశా ప్రతి
మనిషి నుదుటపై
అనివార్యమైన
లోతు ఎరుగని ఓ ఆలోచన

భయం, బాధ మధ్య
బాధ్యతల మోత
మనిషిని తొక్కేసుకుంటూ
గడిచెళ్లిపోతుంటే

ఏది సుఖం ?
ఏది కష్టం ? అనే ప్రశ్న
ఓ తరం చివరి చేల్చి
మనిషిని
సందేశ చిహ్నంగా మార్చి

కాల మహిమ ఆడే
ముగింపు లేని ఆట
మానవ జీవితం

★★★

జ్ఞాపకాల మలాము

సుభాషిణి వడ్డెబోయిన

గతకాలపు వాసనలన్నీ
గాయాలై సలుపుతున్నా...
చిరునవ్వు పులుముకొని
కాంతిలో నిశీధిని మోస్తున్నాను.

నీ తలపుల కిరణాలు
నన్ను తాకుతుంటే...
పొద్దు వాలినా...
ప్రొద్దుతిరుగుడు పువ్వునయ్యాను.

మనలో మొలచిన ఆశలన్నీ
మోడుబారిపోతుంటే...
నాకు నేనే సాంత్వనయ్యాను.

కాలమేసిన కాటుకి
విడివడిన మనం...
రైలు పట్టాల్లా
కలవని దూరంతో
రాజీ పడి బ్రతకడమే...

ప్రేమ చిగురించిన వేళనుంచే
చింతలన్నీ మన చెంత చేరాయి...
వైరాగ్యపు నీడలు కమ్ముకున్నా...

మరపు రాని గాయాలకు
మధుర జ్ఞాపకాల మలాము
రాసుకుంటున్నాను.

★★★

రసరేఖలు

శ్రీధర్ బచ్చోటి

సుదినమీరోజు సర్వము సుందరమ్ము
మానసమ్మున మించు సమ్మదము నిండె
ఎట్టులుండునొ రేపు నేడెరుగగలనె?
ఎరుగకుండుటయే నొ యదృష్టమగును

తలతునజ్ఞానమే మహదొ్భగ్యమంచు
వొంచలేదెరుగంగ రేపటిని గూర్చి
తలపుకందని భాగ్యమ్ము కలుగునేమొ
ఎల్లలెరుగని వగపు ప్రాప్తించునేమొ!

ఇలను రుగ్మత యెదొ యావహించునేమొ!
ప్రళయమేదైన వసుధకు ప్రాప్తమగునొ!
యుద్ధఘటనల భద్రతలుడుగునేమొ!
ఆపజొలను తెలియగనొశ లేదు

ఈ దినమ్మున నొకిచ్చె సృష్టికర్త
వలయునవసరములనెల్లనెలమితోడ
ఎన్నడత్యాశనెరుగని యెడదనొసగె
ఇంతకన్నను వలయునదేమి నొకు?

చిన్న పాత్రలో నొకమృతొన్నమొసగె
స్వార్థమెరుగని యానందవొర్ధినొసగె
ఎదను సతతమ్ము నిండు సంతృప్తినొసగె
నిశ్చలొనందమీ స్థితి నేటివరము

COMMENTS